## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ



నిమ్మపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, మే 1: అనుపురం గ్రామానికి చెందిన బండారి శ్రీహరిగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీహరిగౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కప్పల వంశీని పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, సీనియర్ నాయకులు బూర బాబు, ఆర్‌సీరావు, వెంకటరమణ, మెర్గు శ్రీనివాస్, ఎర్రం రవి, సందీప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ముత్తయ్య, విష్ణుకిరణ్, శేఖర్ ఉన్నారు.

కోనరావుపేట, మే 1: నిమ్మపల్లి, ధర్మారం, కోనరావుపేట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో పాటు వివిధ కారణాలతో పలువురు మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్య, నేతలు రాఘవరెడ్డి, చంద్రయ్య, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

## వేములవాడ అబ్బాయి.. ఇటలీ అమ్మాయి

- తెలుగు సాంప్రదాయంలో ఒక్కటైన జంట
- వేములవాడలో వివాహం



శ్రీకర్ రావు-ఫెదెరికను ఆశీర్వదిస్తున్న కుటుంబ సభ్యులు

వేములవాడ, మే 1: వేములవాడ అబ్బాయి, ఇటలీ అమ్మాయికి అచ్చమైన తెలుగు సాంప్రదాయంలో వేదమంత్రాల సాక్షిగా వేములవాడలో వివాహం జరిగింది. వేములవాడ పట్టణంలో నివాసముంటున్న నిత్యానందరావు-వీణ రాణి కొడుకు శ్రీకర్ రావు ఫ్రాన్స్‌లో ఎమ్మెస్ పూర్తి చేశాడు. అక్కడే ఇటలీకి చెందిన వైద్యురాలు ఫెదిరికతో ఏర్పడిన ప్రేమ బంధం పెళ్లి దాకా తీసుకువచ్చింది. కుటుంబ సభ్యుల సమక్షంలో వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం రాత్రి జంట ఒక్కటైంది. వధూవరులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు ఆశీర్వదించారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

రుద్రంగి, మే 1: గ్రామీణ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని ఎస్ఐ అశోక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో పీటీ దేవయ్య ఆధ్వర్యంలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చెర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు గంగం మహేశ్, తర్రె మనోహర్, చెప్యాల గణేశ్, ఎర్రం గంగనర్సయ్య, గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్, బైరి గంగమల్లయ్య, దయ్యాల నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

# కేంద్రాల్లోనే ధాన్యం.. రైతన్న దైన్యం

- ముందుకు సాగని కొనుగోళ్లు
- కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్న రాశులు
- 'అకాల' భయంతో కుప్పల వద్దే కర్షకుల పడిగాపులు
- కడుపు మండి రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు
- పట్టించుకోని అధికారులు

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అధ్వానంగా మారింది. సర్కారు నిర్లక్ష్యం.. అధికారుల పట్టింపులేమితో ఉమ్మడి జిల్లా రైతులకు శాపంగా మారింది. కేంద్రాలకు వడ్లు తెచ్చి రోజులు గడుస్తున్నా కాంటా పెట్టకపోవడంతో కుప్పలు.. తెప్పలుగా పోగుపడుతున్నది. ఎక్కడో ఓ చోట కొన్నా అది కూడా రెండు మూడు ట్రిప్పులు మాత్రమే సేకరించడం, ఎప్పటికప్పుడు కొనుగోళ్లు చేయకపోవడంతో కర్షకులకు కంటిమీద కునుకేలేకుండాపోతున్నది. అకాల భయం, అడవి పందుల బెడదతో రోజుల తరబడి కుప్పల వద్దే పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నది. పలుచోట్ల కడుపు మండి రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.

– రాజన్న సిరిసిల్ల, మే 1 (నమస్తే తెలంగాణ)



ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో ధాన్యం

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తూతూమంత్రంగా సాగుతున్నది. సర్కారు వైఫల్యం అన్నదాతకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెనువెంటే కొనకపోవడంతో రోజుల తరబడి కుప్పల వద్దే పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నది. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రక్రియ గాడి తప్పింది. లారీలు రాక, హమాలీల కొరత, మిల్లర్ల విముఖతతో రైతుల పరిస్థితి దైన్యంగా మారింది. సెంటర్ల ప్రారంభోత్సవాలు చేశారే తప్ప కాంటాలు పెట్టడం లేదని, వడ్లు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయని రైతులు వాపోతున్నారు. యాసంగి పంట కోతకు ముందే పక్కా ప్రణాళికలతో ముందు కు పోవాల్సిన అధికారుల అలసత్వం వల్ల ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన చెందుతున్నా రు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లతో ముందస్తు చర్చలు జరిపింది. కల్లాల వద్దే కాం టాలు పెట్టి కొనుగోళ్లు ప్రారంభించింది. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంట మిల్లులకు తరలించింది. జిల్లాలోని మిల్లులతో పాటు పెద్దపల్లి, కరీంనగర్‌కు పంపించే ఏర్పాట్లు చేసింది. ఆ ప్రభుత్వం తీసుకున్న పక్కా ప్రణాళికలతో రైతులకు ఎలాంటి ఇ బ్బందులు కలుగలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో లారీల రాక, హమాలీల కొరతతో ధాన్యం సెంటర్లలోనే మగ్గుతున్నది. పలుచోట్ల రైతులు కడుపుమండి ధర్నాలు చేస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తున్నది.

### సేకరణకు ముందుకు రాని మిల్లర్లు..

ఒక్కో మిల్లర్ దాదాపు రూ.కోటిన్నర బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ప్రభుత్వం పెట్టిన కొర్రీలతో ధాన్యం తీసుకునేందుకు మిల్లర్లు విముఖత చూపుతున్నట్లు తెలిసింది. బ్యాంకు గ్యారంటీ ఇచ్చే కంటే తామే నేరుగా రైతుల వద్ద కొనుగోలు చేస్తామన్న అభిప్రాయాలు మిల్లర్లు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 35మిల్లులుండగా, ఇందులో 75 శాతం మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీలు ఇచ్చినట్లు తెలిసింది. ఇంకా కొన్ని మిల్లుల యజమాన్యాలు గ్యారంటీలు ఇవ్వాల్సి ఉంది. దీంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని అధికారులు గోదాముల్లో నిలువ చేస్తున్నారు. ఈ క్రమంలో కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండడంతో రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళన బాట పడుతున్నారు.

### లక్ష్యం 3లక్షల మెట్రిక్ టన్నులు

జిల్లాలో ఈ యాసంగిలో 1,78,350 ఎకరాల్లో వరిసాగు కాగా, 4.20లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి వస్తుందని మార్కెట్ శాఖ అంచనా వేసింది. అందులో 1.20లక్షల మెట్రిక్ టన్నులు పోను, 3లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. అందు కోసం 246కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, 230 కేంద్రాలలో కొనుగోళ్లు ప్రారంభించింది. కానీ ఇప్పటి వరకు 72,320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ఇందులో 65,670 మెట్రిక్ టన్నులు రైస్ మిల్లులకు తరలించారు.

### అడవి పందుల పాలవుతున్న గింజలు..

దాదాపు ఐకేపీ కేంద్రాలు గ్రామ శివారులో ఏర్పాటు చేశారు. వీర్నపల్లి, వన్‌పల్లి, గంభీరావుపేట, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి ఇల్లంతకుంట మండలాల్లోని కొన్ని సెంటర్లు అటవీ ప్రాంతాల్లో ఉన్నాయి. ధాన్యం కుప్పలు రోజుల తరబడి కేంద్రాల్లోనే ఉండడం, వాటిపై కప్పిన టార్పాలిన్లు గాలికి కొట్టుకుపోతుండడంతో ధాన్యాన్ని అడవి పందులు తినేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వన్‌పల్లి ఐకేపీ సెంటర్‌లో నెల పది రోజులవుతున్నా కాంటా పెట్టక పోవడంతో నాలుగు రోజుల కింద దాదాపు 200 మంది రైతులు వచ్చి కలెక్టరేట్ ముందు రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. ఒక్క వన్‌పల్లి మాత్రమే కాదు గంభీరావుపేట మండలం ముస్తఫానగర్, చందుర్తి మండలాల్లోనూ వడ్లు కొంట లేరంటూ రైతులు నిరసనకు దిగారు. అసలే వడగళ్ల కాలం చేతికొచ్చిన పంట వర్షార్పణం అవుతుందన్న భయం, అడవి పందుల పాలవుతుందన్న బెంగతో రైతులు కంటి మీద కునుకు లేకుండా సెంటర్లలో గడుపుతున్న పరిస్థితి. కలెక్టర్ చొరవ తీసుకుని కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

### కుప్పమీదే కునుకు తీస్తున్నం..



నాకు నాలుగెకరాలున్నది. 14 రోజుల కింద గింజలు తెచ్చి ఐకేపీ సెంటర్‌లో పోసిన. ఇంత వరకు కాంటా పెట్టలేదు. పొద్దంతా ఎండకు ఆరబోసి రాత్రిళ్లు కుప్పల మీదే కునుకుతీత్తున్నం. వానత్తదన్న భయం ఉంది. తడిస్తే సార్లు జోకరాయే. గాలిదుమారానికి కుప్పల మీద కప్పిన పరదలు లేచి పోతున్నయ్. కేసీఆర్ సారుండంగ గింత గోస పడ్లేదు. ఎప్పుడు కొంటరో ఏమో.. ఇల్లిడిసి సెంటర్‌లోనే ఉంటున్నం.

**- గుమ్మడి ఆనంద్, రైతు హరిదాస్‌నగర్, ఎల్లారెడ్డిపేట మండలం**

## రామన్న కోలుకోవాలని పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, మే 1: జిమ్‌లో గాయపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మట్టే శ్రీనివాస్, ముగ్దం అనీల్, జగన్, బాలకిషన్, సాయి, మనోజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌కు జరిమానా

వేములవాడ రూరల్, మే 1: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ పార్కింగ్ స్థలం కాంట్రాక్టర్‌కు జరిమానా విధించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్కింగ్ స్థలంలో వాహన యజమానుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో అధికారులతో విచారణ జరిపించామని, మొదటి తప్పుగా భావించి జరిమానా విధించినట్లు చెప్పారు. నియమ నిబంధనలకు అనుగుణంగా రుసుం తీసుకోవాలని, లేదంటే నోటీసులు జారీ చేసి కాంట్రాక్ట్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పార్కింగ్ స్థలంలో రుసుం వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

## కొనసాగుతున్న స్వర్ణకారుల దీక్ష

ముస్తాబాద్, మే 1: మండల కేంద్రంలో బంగారు దుకాణాల ఏర్పాటు కోసం బడా వ్యాపారులకు అనుమతులు ఇవ్వవద్దని ముస్తాబాద్‌లో స్వర్ణకారుల రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నది. కోట్ల పెట్టుబడి పెట్టి దుకాణాలు ఏర్పాటు చేస్తే గ్రామాల్లో కుల వృత్తిని నమ్ముకొని తమకు ఉపాధి లేకుండా పోతుందని, జీవితాలు రోడ్డున పడతాయని వాపోయారు. మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు చింతోజి బాలయ్య, సంఘం నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, మే 1: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభచూపిన దుమాలకు చెందిన పలువురు విద్యార్థులను గ్రామస్తులు సన్మానించారు. రామిండ్ల అర్పిత 574, బద్దిపడిగె నిక్షిత 509, రామిండ్ల పల్లవి 506, ఖానాపురం నెలవంక 552 మార్కులు సాధించగా, గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. అలాగే రాగట్లపల్లికి చెందిన మందాటి సాకేశ్ 555 మార్కులు సాధించగా, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు సన్మానించారు. ఇక్కడ పలు సంఘాల, నాయకులు, టీచర్లు పాల్గొన్నారు.

## క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మే 1: అక్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో జీ కృష్ణహరి తెలిపారు. క్యాంపులో స్పోకెన్ ఇంగ్లిష్, ఆటపాటలపై శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

సిరిసిల్ల రూరల్/ బోయినపల్లి, మే 1: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు మెరుగైన సేవలందించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం సూచించారు. గురువారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల సెక్టార్, బోయినపల్లి మండల సెక్టార్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయ పాలన పాటించాలని, సరైన సమయానికి పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం సారంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలోని టీచర్ విరమణ పొందగా, శాలువాతో సన్మానించారు. ఇక్కడ సీడీపీవో ఉమారాణి, సూపర్‌వైజర్ సుస్మిత, కోఆర్డినేటర్ రోజా, బోయినపల్లిలో జిల్లా డీహెచ్‌వోబీ కోఆర్డినేటర్ రోజా, సూపర్‌వైజర్ నిర్మల, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

## వేములవాడ ఏఎస్పీకి సన్మానం

వేములవాడ, మే 1: వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పూల బొకె అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, గుజ్జ మనోహర్, కనికరపు శ్రీనివాస్, జక్కుల పద్మ, బూర సరిత ఉన్నారు.

## ఎన్ఆర్ఐకి సత్కారం



సత్యంను సన్మానిస్తున్న ఆలయకమిటీ సభ్యులు

ఎల్లారెడ్డిపేట, మే 1: మండల కేంద్రంలోని శివాలయంలో ఎన్ఆర్ఐ రాధారపు సత్యంను ఆలయ కమిటీ సభ్యులు గురువారం సన్మానించారు. ఆలయ పునర్నిర్మాణానికి కావల్సిన పూర్తి గ్రానైట్‌ను దాతృత్వంగా అందించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నంది కిషన్, బొమ్మకంటి రవిందర్, భాస్కర్, వెంకన్న, రాజయ్య, అశోక్, గంప నాగేంద్రం తదితరులు ఉన్నారు.

## డీటీఎఫ్ నూతన కార్యవర్గం



ఏ సుధాకర్ రెడ్డి, వీ తిరుపతి

చందుర్తి, మే1: డీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం గురువారం ఎన్నికైంది. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ నాలుగో వార్షిక కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి ఎన్నికల అధికారిగా కౌన్సిల్ సభ్యులందరి ఆమోదంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవురం సుధాకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వంగ తిరుపతి ఎన్నికయ్యారు. ఉపాధ్యకులుగా సలావుద్దీన్, సుజాత, సురేష్, కార్యదర్శులుగా విష్ణుప్రసాద్, కారంపూరి రాజేశం, చక్రపాణి, ఆడెపు గణేశ్, రాష్ట్ర కౌన్సిలర్‌గా రాజేశ్వర్ రావు, ఉమారాణి, బూర సదానందం, శంకర్, దొంతుల శ్రీహరి, గుర్రం కృష్ణారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, ఎర్రసత్యనారాయణ, గడ్డం లక్ష్మి రెడ్డి, ఆడెపు రాజేశం, నర్సయ్య, ఆడిట్ కమిటీ కన్వినర్‌గా గంప రాజేందర్, రవీందర్, ఎల్లయ్య, అకడమిక్ సెల్ కన్వీనర్‌గా కృష్ణారెడ్డి, సభ్యులుగా ప్రేమ్ సాగర్, అరుంధతి ఎన్నికయ్యారు. నూతన కమిటీని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## వేములవాడకు ఫోర్‌లైన్ రోడ్డు నిర్మించండి

- ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలి
- వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి




మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, పక్కన నాయకులు

వేములవాడ రూరల్, మే 1: కరీంనగర్ – వేములవాడ రహదారిని కొదురుపాక నుంచి ఫోర్‌లైన్‌గా నిర్మించాలని వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి డిమాండ్ చేశారు. గురువారం వేములవాడ మండలం అనుపురంలో సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ నుంచి వేములవాడకు వచ్చే రహదారి కొదురుపాక వరకు మాత్రమే ఫోర్‌లైన్ వేశారని, కొదురుపాక నుంచి వేములవాడ దాకా రహదారి ఫోన్‌లైన్ రహదారి లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనుపురం, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి, నాంపెల్లి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కరీంనగర్ నుంచి వేములవాడ దాకా ఫోర్‌లైన్ వేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికలు వేసిందని, ఈ క్రమంలోనే కొదురుపాక వరకు పూర్తిచేసినట్లు చెప్పారు. మిగిలిన రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచిందని, కానీ ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని వేములవాడ దాకా ఫోర్‌లైన్ రహదారి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడ మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మబాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్‌సీరావు, మాజీ సర్పంచ్ వెంకటరమణరావు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మెర్గు శ్రీనివాస్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు వనపట్ల సందీప్‌రెడ్డి, నాయకులు వనపట్ల నర్సింహారెడ్డి, ఎర్రం రవీందర్, వెంకటేశం, విలాసాగరం శేఖర్, కిషన్, ఎర్రం ముత్తయ్య ఉన్నారు.

## మెరుగైన వైద్యానికి భరోసా

- రామన్న చొరవతో బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ
- అందజేసిన బీఆర్ఎస్ నేత సందీప్



సుజాత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దార్ల సందీప్

సిరిసిల్ల టౌన్, మే 1: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు మెరుగైన వైద్యం కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో ఎల్‌వోసీ మంజూరైంది. జిల్లా కేంద్రంలోని 34వ వార్డుకు చెందిన కోడం సుజాత తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఆర్థికంగా లేకపోవడంతో స్థానిక మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు దార్ల సందీప్ విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. వెంటనే దవాఖాన వైద్యులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కింద రూ.2లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించి ఆపన్న హస్తం అందించారు. కాగా, ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన కేటీఆర్‌తో పాటు సహకరించిన దార్ల సందీప్‌కు సుజాత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్లలో ఎస్సీ,ఎస్టీ కోర్టు ఏర్పాటు చేయాలి

- హైదరాబాద్‌లో జస్టిస్‌లకు జిల్లా న్యాయవాదుల విజ్ఞప్తి



జస్టిస్‌కు రాజన్న చిత్రపటం, ప్రసాదాన్ని అందజేస్తున్న జూపల్లి శ్రీనివాసరావు, న్యాయవాదులు

గాంధీచౌక్, మే 1: సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టును ఏర్పాటు చేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం కోరింది. సిరిసిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం హైదరాబాద్ తరలివెళ్లారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు, జస్టిస్ జే శ్రీనివాసరావులను కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. కరీంనగర్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కోర్టుని విభజించి రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేసినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. అందుకు జస్టిస్‌లు సానుకూలంగా స్పందించి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జస్టిస్‌లను కలిసిన వారిలో జనరల్ సెక్రటరీ తంగళ్లపల్లి వెంకటి, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరి నర్మెట రమేశ్, వుచ్చిడి శరత్‌రెడ్డి, ఎం పుష్పలత, దోర్నాల జనార్ధన్‌రెడ్డి, అన్నల్‌దాస్ వేణు, కడగండ్ల తిరుపతి, బూర్ల కళ్యాణీ, అనీల తదితరులున్నారు.

## 'పది' ఫలితాల్లో సర్కారు బడుల సత్తా



ఓబులాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం ఉపేందర్, టీచర్లు

సిరిసిల్ల రూరల్, మే 1: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభచూపారు. ఎనిమిది పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో జిల్లెల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బీ వైష్ణవి 554 మార్కులు సాధించింది. నేరేళ్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోహిత్ 549, విష్ణుతేజ 548 మార్కులు సాధించారు. ఓబులాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో సుప్రజకు 484 మార్కులు, రుచితకు 470 మార్కులు వచ్చాయి. బద్దెనపల్లిలోని బాలికల గురుకుల పాఠశాలలో కేతన 569 మార్కులు సాధించింది. నేరేల్లలోని బాలికల గురుకుల స్కూల్‌లో అక్షయ 570 మార్కులు, మండెపల్లి శివారులోని మోడల్‌స్కూల్‌లో అక్షయ 573, శ్రీవిద్య, ప్రణయ్ 560 మార్కుల చొప్పున సాధించారు. తంగళ్లపల్లిలోని మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్‌లో శివిక్షణ 573, రుచితకు 567 మార్కులు వచ్చాయి. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో రసగ్న 551, శ్రావణికి 547 మార్కులతో సత్తాచాటగా, ఉపాధ్యాయులు అభినందించారు. మొత్తంగా మండలంలో 98 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో భూక్య రాజు తెలిపారు.




## ఘనంగా మే డే

- జిల్లాలో రెపరెపలాడిన జెండాలు



సిరిసిల్లరూరల్: జిల్లెల్లలో వేడుకల్లో భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్, కార్మిక సంఘ నేతలు

వేములవాడ/ వేములవాడ రూరల్/ ముస్తాబాద్/సిరిసిల్లరూరల్/ ఇల్లంతకుంట/ గంభీరావుపేట/ కలెక్టరేట్/ వీర్నపల్లి, మే 1: మే డేను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా కార్మికులు కదంతొక్కారు. ప్రధాన చౌరస్తాల్లో ఎర్రజెండాలను ఎగరేశారు. చికాగో స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిస్తామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా 'మేడే వర్ధిల్లాలి'' అంటూ నినాదాలతో హోరెత్తించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో హమాలీ సంఘం నాయకులు శంకర్, రాజు, చంద్రయ్య, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలంలో సీఐటీయూ, సీపీఎం, సీపీఐ నాయకులు ఆయా గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గన్నారం నర్సయ్య, సావనపెల్లి రాములు, మంద అనిల్ పాల్గొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను అధ్యక్షుడు కొండల్‌రావు ఆవిష్కరించారు. అలాగే సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు, హమాలీలు, పెయింటర్ అసోసియేషన్ కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్యగౌడ్ ఉన్నారు. వేములవాడ పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు ర్యాలీ తీశారు. జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ కార్మిక సంఘాల నాయకులు కడారి రాములు, గుర్రం అశోక్, పార్టీల నాయకులు రామతీర్థపు రాజు, సిరిగిరి రామచందర్, చిలుక రమేశ్, పులి రాంబాబు, బింగి మహేశ్ ఉన్నారు. కోనరావుపేట మండలం కనగర్తి, నిమ్మపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏగమంటి ఎల్లారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ సర్పంచ్ బాపురెడ్డి, విమల ఉన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని చేనేత పవర్‌లూం కార్మిక సంఘ భవనంలో, హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లెల్లలో జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండోచైర్మన్ బండి దేవదాస్‌గౌడ్,కోడూరి భాస్కర్‌గౌడ్, ఆసాముల సంఘ అధ్యక్షుడు గోనే పర్శరాం, పవర్‌లూం అధ్యక్షుడు కుడిక్యాల కనుకయ్య, మచ్చ శ్రీనివాస్, రాపెల్లి ఆనందం, మాట్ల మధు, సతీష్‌రెడ్డి ఉన్నారు. జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌లోని సీఐటీయూ భవన్ వద్ద టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్, జిల్లా కోశాధికారి అంబటి రమేశ్, జిల్లా కార్యదర్శులు ఆడెపు శివ కుమార్, కొత్వాల్ ప్రవీణ్, కోటగిరి లక్ష్మణ్, గాలిపెల్లి సంతోష్ కుమార్ కలిసి జెండాను ఆవిష్కరించారు. వీర్నపల్లిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీస్కైలాబ్ బాబు, నేతలు మల్లారపు అరుణ్‌కుమార్, సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం, నేతలు కలిసి కార్మిక జెండాను ఎగరేశారు.